తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత, కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

# తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com
for e-paper scan now
ములుగు | సంపుటి : 02 | సంచిక : 189 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 16 అక్టోబర్ 2023 | పేజీలు : 08 | వెల ₹5
Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

# మ్యానిఫెస్టోతో జిమ్మిక్కులు..






## అమలు కాని మ్యానిఫెస్టోతో కెసిఆర్ జిమ్మిక్కులు

- తిప్పి కొట్టాలని సోషల్ మీడియా వేదికగా ప్రచారం
- నిరుద్యోగుల, అక్రిడేషన్ రాని జర్నలిస్టుల, ఇతర బాధితుల ఆక్రోషం
- సంధిస్తున్న ప్రశ్నల ప్రశ్నల వర్షం

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా, అనేకమంది అసలైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వకుండా, గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ వస్తున్న సీఎం కేసీఆర్ అమలు కానీ హామీలతో మళ్లీ కొత్త మేనిఫెస్టో తో జిమ్మిక్కులు చేయడానికి వస్తున్నాడని ఈసారి మళ్లీ మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలంటూ తెలంగాణ బాధిత ప్రజలు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు. గతంలో ఇచ్చిన అనేక హామీలను ఎందుకు నెరవేర్చలేదు అంటూ నిలదీస్తూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.

- తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 10 ఏండ్లు అయినా కొత్త రేషన్ కార్డు ఇవ్వలేని చరిత్ర కేసీఆర్ ప్రభుత్వంది..
- అసలు రేషన్ కార్డు ప్రజలకు ఇవ్వని చరిత్ర తెలంగాణ ప్రభుత్వం ది
- 10 యేండ్ల నుండి పెళ్లి అయ్యి,పిల్లలు అయినా ఎందుకు తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వలేదు?
- 400 లకు గ్యాస్ సిలిండర్ అన్న కేసీఆర్ ఈ పదేండ్ల లో ఎందుకు అమలు చేయలేదు
- మొన్నటికి మొన్న వికలాంగుల పింఛన్ ను 3016 నుండి 4016 చేసిన కేసీఆర్ ఎందుకు 6,016 రూపాయలు ఇవ్వలేదు...2 నెలల కే వికలాంగుల పై ఇంత ప్రేమ ఎందుకు?

మిగతా 2 లో



## బీఆర్ఎస్ మ్యానిఫెస్టో విడుదల సందర్భంగా రంగంలోకి కేసీఆర్

ఎన్నికల సమరానికి బిఆర్ఎస్ సిద్ధంగా ఉన్నాం : కేసీఆర్

2 లో..




## బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఫైర్

కాంగ్రెస్ గ్యారెంటీలను కేసీఆర్ కాపీ కొట్టారాని విమర్శలు

2 లో..

## 51 బిఆర్ఎస్ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేసిన కేసీఆర్



హైదరాబాద్, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు పూలమాలలు వేసి నివాళులర్పించి 51 మంది బిఆర్ఎస్ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులతో సిఎం కెసిఆర్ ఆదివారం తెలంగాణ భవన్ లో భేటీ అయ్యారు. ఆదివారం, సోమవారం భీఫారాలు అందిస్తామని సిఎం కెసిఆర్ పేర్కొన్నారు. బీ-ఫారాలు పొందిన అభ్యర్థుల్లో పోచారం శ్రీనివాస్‌రెడ్డి, షకీల్, జాజాల సురేందర్, గణేష్ గుప్తా, బాజిరెడ్డి గోవర్ధన్, గంప గోవర్ధన్, పట్నం నరేంద్రరెడ్డి, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్,

మిగతా 2 లో

# ములుగు బీఆర్ఎస్‌లో నయా జోష్



2 లో..

- కారెక్కిన రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ దేవ్ సింగ్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకన్న
- మంత్రి కేటీఆర్ సమక్షంలో హైదరాబాద్ లో చేరిక
- టీడీపీ క్యాడర్ బీఆర్ఎన్ కు బలమంటున్న నేతలు

ములుగు, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలో బీఆర్ఎస్ పార్టీలో నయా జోష్ కనిపిస్తోంది. బలమైన నాయకులు చేరుతుండటంతో పార్టీ బలం పెంచే పనిలో నేతలు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగా రెండేళ్లుగా స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించుకొని నిత్యం ప్రజల్లో తిరుగుతూ విద్యార్థులకు నోటు పుస్తకాలు, విద్యోపకరణాలు పంపిణీ చేసిన రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ భూక్య దేవ్ సింగ్ ఆదివారం హైదరాబాద్ లో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు.



## మ్యానిఫెస్టోలు నమ్మి మోసపోవద్దు

వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ను ఓడించాలి

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

2 లో..

## తెలంగాణను రక్షించుకోవడానికి ఇది చివరి అవకాశం

ప్రజలారా ఆలోచన చేసి ఓటు వేయండి : కేఏ పాల్



తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): ప్రజాశాంతి పార్టీ మేనిఫెస్టోను బీఆర్ఎస్ వాళ్లు కాపీ కొట్టారని ఆ పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయలేదని ఆయన విమర్శలు

మిగతా 2 లో



## కేసీఆర్‌తో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య భేటీ

9 లో..

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తొలి జాబితాను విడుదల

- 55 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు
- ఈనెల 20 లోపు పూర్తిస్థాయి అభ్యర్థుల జాబితాను ప్రకటన



2 లో..



## టికెట్లు రాని వారు పెద్ద మనసుతో వచ్చిన వారికి సహకరించాలి

పొన్నాల పార్టీ మారడం బాధాకరం

కాంగ్రెస్ ప్రచారకమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

2 లో..

# మ్యానిఫెస్టోతో జిమ్మిక్కులు




**మొదటి పేజీ తరువాయి**

- క్రమంగా 6, 016 పెంచుకుంటూ పోతా అన్న కేసిఆర్ మాటల్లో నిజమెంత?
- అసలు రైతుల ఊసే లేదు..వ్యవసాయానికి పెద్ద పీట ఎందుకు వేయలేదు?
- దళిత బంధు నిరంతర ప్రక్రియ అన్న కేసీఆర్ హుజూరాబాద్ ఎన్నిక ల్లో అమల్లోకి వచ్చిన దళిత బంధు ఎన్నిక దళిత కుటుంబాలకు 10 లక్షలు ఇచ్చారు? ఎంత మంది అర్హులకు ఇచ్చారు? ఇప్పుడు ఎన్నికల జిమ్మిక్కులు కావా?
- రైతు బంధు పెంచుతా అన్న కేసీఆర్ రైతులకు వచ్చే సబ్సిడీలు ఎందుకు తొలగించారు?
- సన్న బియ్యం రేషన్ దుకాణాలు ద్వారా పంపిణీ చేస్తున్నాం అని పలుమార్లు చెప్పిన కేసీఆర్ తిరిగి సన్న బియ్యం ఇస్తా అని చెప్పే సమాధానం లో నిజమెంత? అంటే ఇప్పటి వరకు దొడ్డి బీయ్యనే పంపిణీ చేస్తున్న అని ఒప్పుకోక నే ఒప్పుకున్నారా? మీడియా సాక్షిగా?
- అర్హులైన పేద మహిళలు ఇప్పటి వరకు అంటే పది ఎండ్ల లో కేసీఆర్ కు కనిపించలేదా? అర్హులు అయిన మహిళలు ఎవరు? వారి వివరాలు ఎందుకు చెప్పలేదు?
- 2018 మ్యానిఫెస్టోలో నిరుద్యోగ భృతి 3,016 రూ,,లు ఎక్కడికి పోయాయి?
- 2014 లో దళిత ముఖ్యమంత్రి ఎటు పోయే? కాపలా కుక్క ఎటు పోయే? కేసీఆర్ కు పదవులు అక్కరకు లేవు అన్న మీరు ఇప్పుడు ఎవరు ఏలుతున్నరు?
- దళితుల కు ఇస్తా అన్న మూడు ఎకరాలు ఎక్కడ అమలు అయ్యాయి?
- కోడి,కుక్క,మేక,ఎక్కడ కట్టి వేయాలి,అల్లుడు ఎక్కడ పండాలి అన్న మీరు అందరికీ డబల్ బెడ్ రూం అన్నారు..ఎన్ని లక్షల మందికి మీరు ఇచ్చిన హామీని నేరవేర్చారు? దమ్ముంటే శ్వేత పత్రం విడుదల చేస్తారా?
- లక్ష రూపాయల రుణ మాఫీ అన్నారు..ఎంత మంది రైతులకు రుణ మాఫీ చేశారు? దానికి సంబంధించి శ్వేత పత్రం విడుదల చేస్తారా?
- ఇంటికో ఉద్యోగం అన్నారు..ఊరికి ఒక ఉద్యోగం ఇచ్చారా? దాని శ్వేత పత్రం విడుదల చేసే దమ్ము మీ ప్రభుత్వానికి మీకు ఉందా?
- కాంట్రాక్టు ,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తా అని 2014 లో నే హామీ ఇచ్చారు? ఎంత మందికి మీరు రెగ్యులర్ చేశారు? శ్వేత పత్రం విడుదల చేయగలరా?
- పోడు భూముల్ని సాగు భూములుగా చేసి పట్టాలు ఇస్తాం అన్నారు..ఎంత మందికి పోడు భూములకు పట్టాలు ఇచ్చారు?
- లక్ష నాగళ్లతో రామోజీ ఫిల్మ్ సిటీ దున్నుతా అని 2014 నుండి మీరు అన్న మాటలు ఎటు పాయే? మీరు దిన్నినారా? లేక రెడ్ కార్పెట్ వేశారా? సి.యం కేసీఆర్?
- హుస్సేన్ సాగర్ ప్రక్షాళన జరిగిందా? కొబ్బరి నీళ్ళు గా మార్చారా? ఎంత మంది ఆ కొబ్బరి నీళ్లు తాగుతున్నారు ముఖ్యమంత్రి గారు?
- 2017 లో అసెంబ్లీ సాక్షిగా రైతులకు 26 లేదా 28 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉచితంగా ఇస్తాం అన్నారు..ఎంత మందికి ఇచ్చారు? ఇప్పుడు మ్యానిఫెస్టోలో ఎందుకు పెట్టలేదు?
- కొండ గట్టు బస్సు ప్రమాదం లో చనిపోయిన కుటుంబాలకు ఎంత మందికి నష్ట పరిహారం ఇచ్చారు? మీ ప్రభుత్వానికి శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా?
- మీ ప్రభుత్వం లో ప్రభుత్వం ఉద్యోగాల కోసం ఎన్ని నోటిఫికేషన్ లు వేశారు? ఎన్ని పరీక్షలు నిర్వహించారు? ఎన్ని పరీక్ష ఫలితాలు వెలువడి అయిన తర్వాత రద్దు అయ్యాయి? ఎంత మంది ఆత్మ హత్యలు చేసుకున్నారు? ప్రభుత్వం నివేదిక సమర్పించే దమ్ము మీకు ఉందా?
- కొలువులు కోసం కొట్లడే వారి పై ఎన్ని కేసులు నమోదు చేశారు..మీ పోలీసుల ద్వారా వేధించారు..ఎంత మందిని జైల్లో పెట్టారు..సమగ్ర నివేదిక తెలంగాణ ప్రజలకు మీరు ఇవ్వగలరా?
- ఉన్నత చదువులు చదువుకున్న వారికి కొలువులు గురించి ఎందుకు మ్యానిఫెస్టోలో ప్రకటించలేదు?
- 2014 లో ఏర్పడి ప్రభుత్వం ఎన్ని సార్లు డి.యస్.సి పరీక్షలు నిర్వహించింది? ఉన్న ఖాళీలు ఎంత? మీరు భర్తీ చేసింది ఎంత? ఎందుకు మీరు ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించలేదు?
- చిన్న పత్రికలు,పెద్ద పత్రికలు అని తేడా లేదు అందరికీ జర్నలిస్ట్ ల అక్రిడిటేషన్ కార్డులు ఇస్తాం అందరు జర్నలిస్ట్ లే అని 2014 కు ముందు నుండి పలుమార్లు ప్రస్తావించిన మీరు ఇప్పుడు ఎందుకు అక్రిడిటేషన్ కార్డు ఉన్న వారికే 400 గ్యాస్ సిలిండర్ అని ప్రకటన? ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న అక్రిడిటేషన్ లు ఎన్ని? పోరాడి , ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న తెలంగాణలో ఉన్న కార్డులు ఎన్ని?
- తెలంగాణ లో 100 కోట్ల జర్నలిస్ట్ బడ్జెట్ ఏ రంగాలో ఖర్చు చేశారు? ఆ సొమ్ము ఎవడి పాలు అయ్యింది?
- ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణ సెంటిమెంట్ ను వాడుకొని ఆత్మ బలిదానాలు చేసుకున్న వారి సమాధుల పై భవంతులు నిర్మించుకొని భోగ భాగ్యాలు అనుభవిస్తున్న దొర కుటుంబానికి చరమ గీతం పాడాలి....వచ్చే ఎన్నికల్లో చాలు దొర..ఇక సాలు దొర అంటూ బి.ఆర్.యస్ ప్రభుత్వాన్ని సాగ నంపాలి... అంటూ
- ప్రత్యేక రాష్ట్రం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రజల బ్రతుకులు బాగుపడలేదని ఇప్పుడైనా బాగుపడాలంటే బాగా ఆలోచించి ఓటు వేయాలని, డబ్బులు పంచితే బరాబర్ తీసుకోవాలని ఓటు మాత్రం విజ్ఞతతో నిస్వార్థంగా తెలంగాణ కొరకు పనిచేసే నికార్సైన నాయకులకు మాత్రమే ఓటు వేయాలని అంటూ బంగారు తెలంగాణ కాంక్షించే అసలు సిసలైన తెలంగాణ వాదులు, తెలంగాణలో దగాపడ్డ వర్గాలు సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేస్తున్నారు. ఇది చేసాం అది చేశామని చెప్పుకుంటున్న నాయకులు నిరుద్యోగులు తెలంగాణలో దగాపడ్డ బాధితులు అడుగుతున్న వాస్తవ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని లేకుంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేస్తామని బాధితులు ముక్తకంఠంతో హెచ్చరిస్తున్నారు .

## మ్యానిఫెస్టోలు నమ్మి మోసపోవద్దు

ఆసిఫాబాద్, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): వచ్చే ఎన్నికల్లో దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చేందుకు సిద్ధమవుతున్న కేసీఆర్ ను ఓడించి,బీఎస్పీని గెలిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం దహేగాం మండలంలోని కర్జి,గిరివెల్లి,మెత్తం, గెర్రే,చంద్రపల్లి, చర్చిగూడ, దహేగాంలలో పర్యటించారు. కేసీఆర్ ఇచ్చే అబద్ధపు హామీల మ్యానిఫెస్టోలు నమ్మి ప్రజలెవరూ మోసపోవద్దన్నారు. గతంలో కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రతి పేద కుటుంబానికి అన్యాయం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే కోనేరు కొనప్పను ఓడించి సిర్పూర్ లో కోనప్ప బ్రదర్స్ అరాచకాలు, ఆగడాలకు అడ్డుకట్టవేయాలన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం త్యాగాలు చేసింది అత్యధికులు బహుజనులేనని, భోగాలు మాత్రం కేసీఆర్ కుటుంబం అనుభవిస్తుందని అన్నారు.అనంతరం బీఆర్ఎస్, బీజేపికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఎస్పీలో చేరారు.పార్టీలో చేరిన వారిలో దహెగాం మండలం కర్జిలో వార్డు సభ్యులు లంగారి మధుకర్, కూడె లక్ష్మీ, నాయకులు అంజన్న ఉన్నారు. వీరందరికీ బీఎస్పీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ కార్యదర్శి అర్షద్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి సిడెం గణపతి, జిల్లా ఇంఛార్జి సోయం చిన్నయ్య, జిల్లా కోశాధికారి రాంటెంకి నవీన్, మాజీ జడ్పీటీసీ పిల్లల తిరుపతి, దహేగాం మండల అధ్యక్షుడు దేవిదాస్ మహిళా మండల అధ్యక్షురాలు అర్క కవితనాయకులు మహేందర్, దుర్గం గౌతమ్, గొర్లపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు బీఆర్ఎస్‌లో నయా జోష్

**మొదటి పేజీ తరువాయి**

అదేవిధంగా తెలుగుదేశం పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు ఈర్ల వెంకన్న అలియాస్ కోళ్ల వెంకన్న సైతం బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో రాష్ట్ర మంత్రి కేటీఆర్ సమక్షంలో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ములుగు జిల్లా ప్రజలపై ముఖ్యమంత్రి కేసీఆర్ కు అత్యధిక ప్రేమ ఉందని, అందుకే 2018లో అభ్యర్థి ఓడినా ములుగును జిల్లాగా చేసి అభివృద్ధి చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి గెలుపుకు కృషి చేయాలని మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు.

**బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం: రిటైర్డ్ కమిషనర్ దేవ్ సింగ్ , కోళ్ల వెంకన్న**

బీఆర్ఎస్ నేతృత్వంలోనే ములుగు జిల్లా అభివృద్ధి సాధ్యమని, గతంలో మంత్రి చందూలాల్ హయాంలో జరిగిన అభివృద్ధి తరువాత మళ్లీ కేసీఆర్ చొరవతోనే ములుగు జిల్లాగా ఏర్పడి ఇక్కడి ప్రజలకు అభివృద్ధి అంటే ఏంటో తెలుస్తోందని దేవ్ సింగ్, కోళ్ల వెంకన్న స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలకు సేవచేయాలనే సంకల్పంతోనే బీఆర్ఎస్ లో చేరినట్లు వారు ప్రకటించారు. అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు ఖాయమని, అందుకు సర్వశక్తులా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్ని కుట్రలు పన్నినా గెలిచేది బీఆర్ఎస్ అని గెలిపించేది అభివృద్ధి సంక్షేమ పథకాలేనని వెల్లడించారు. ములుగు నియోజకవర్గంలో 25వేల మెజారిటీతో బీఆర్ఎస్ తప్పక గెలుస్తుందని. అన్నారు.

**బీఆర్ఎస్ క్యాడర్ లో జోష్**

ములుగుకు చెందిన బలమైన నాయకులు బీఆర్ఎస్ లో చేరడంతో పార్టీ క్యాడర్ లో కొత్త జోష్ కనిపిస్తోంది. భూక్య దేవ్ సింగ్ గత రెండేళ్లుగా నియోజకవర్గంలో తిరుగుతూ విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ చేశారు. అదేవిధంగా పాఠశాలల బలోపేతానికి తనవంతు సాయం అందించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితుడై బీ ఆర్ఎస్ లో చేరారు. ములుగు నియోజకవర్గంలో బంజారా సామాజిక వర్గం సుమారు 34 వేల మంది ఓటర్లు ఉండగా దేవ్ సింగ్ ప్రభావితం చేయనున్నారు. అదేవిధంగా కోళ్ల వెంకన్నగా సుపరిచితుడైన టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఈర్ల వెంకన్న వ్యాపార వేత్తగా, ములుగులో స్థిరపడ్డారు. 2009 నుంచి 2014వరకు కాంగ్రెస్ పార్టీలో పని చేసిన ఆయన 2014లో టీఆర్ఎస్ లో చేరారు. 2018లో మంత్రి చందూలాల్ సమక్షంలో ములుగు, సర్పంచ్ గా పోటీకి సిద్ధమయ్యారు. తదనంతర పరిణామాలతో టీడీపీ జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతుండగా క్యాడర్ తో కలిసి ఆదివారం మంత్రి కేటీఆర్ సమక్షంలో బీ ఆర్ఎస్ లోకి వచ్చారు. ఈ ఇద్దరి చేరికతో ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ లో కొత్త జోష్ కనిపిస్తోంది.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తొలి జాబితాను విడుదల



తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కాంగ్రెస్ తమ పార్టీ నుంచి పోటీ చేయబోయే అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. మొత్తం 55 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. తెలంగాణలో మొత్తం 119 అసెంబ్లీ స్థానాలు ఉండగా, తొలి జాబితాలో 55 మంది కి అవకాశం కల్పించారు. ఇప్పటికే తెలంగాణ అధికార పార్టీ బీఆర్ఎస్ తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించగా , బిజెపి అభ్యర్థుల జాబితాను ప్రకటించేందుకు కసరత్తు చేస్తోంది. కాంగ్రెస్ ఈ రోజు 55 మంది అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఈనెల 20 లోపు మొత్తం పూర్తిస్థాయిలో అభ్యర్థుల జాబితాను ప్రకటించనుంది. అభ్యర్థుల ను ప్రకటించిన తర్వాత పూర్తిస్థాయిలో వారు నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారానికి తిరిగే విధంగా అన్ని ఏర్పాట్లు చేసింది. పార్టీ తరఫున అనేక కార్యక్రమాలను సిద్ధం చేయడంతో పాటు, ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాల పైన దిశ నిర్దేశం చేయనుంది. ఇది ఇలా ఉంటే నియోజకవర్గాల వారీగా కాంగ్రెస్ ప్రకటించిన 55 మంది అభ్యర్థుల పేర్లు ఈ విధంగా ఉన్నాయి.

1.బెల్లంపల్లి - గడ్డం వినోద్
2.మంచిర్యాల- కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు
3. నిర్మల్ - కూచాడి శ్రీహరిరావు
4.ఆర్మూర్ - ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి
5. బోధన్ - పి సుదర్శన్ రెడ్డి
6. బాల్కొండ - సునీల్ కుమార్ ముత్యాల
7. జగిత్యాల - టీ జీవన్ రెడ్డి
8. ధర్మపురి - అడ్లూరి లక్ష్మణ్ కుమార్
9. రామగుండం - ఎమ్మెస్ రాజ్ ఠాకూర్
10. మంథని - దుద్దిళ్ల శ్రీధర్ బాబు
11. పెద్దపల్లి - చింతకొండ విజయ రమణారావు
12. వేములవాడ - ఆది శ్రీనివాస్
13. మానకొండూర్ - డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ
14. మెదక్ - మైనంపల్లి రోహిత్ రావు
15.ఆందోల్ - సి దామోదర నరసింహ
16. జహీరాబాద్ - ఆదం చంద్రశేఖర్
17. సంగారెడ్డి - తూర్పు జగ్గారెడ్డి
18. గజ్వేల్ - తూముకుంట నర్సారెడ్డి
19. మేడ్చల్ - తోటకూర వజ్రేష్ యాదవ్
20. మల్కాజిగిరి - మైనంపల్లి హనుమంతరావు
21- కుత్బుల్లాపూర్ - కొలన్ హనుమంత రెడ్డి
22 ఉప్పల్ - ఎం పరమేశ్వర్ రెడ్డి 23. చేవెళ్ల - పమేనా బీమ్ భారత్
24. పరిగి - టి రామ్మోహన్ రెడ్డి
25. వికారాబాద్ - గడ్డం ప్రసాద్ కుమార్
26. ముషీరాబాద్ - అంజన్ కుమార్ యాదవ్
27. మలక్ పేట - షేక్ అక్బర్
28. శరత్ నగర్ - డాక్టర్ కోట నీలిమ
29. నాంపల్లి - మహమ్మద్ ఫిరోజ్ ఖాన్
30. కార్వాన్ - వాస్మాన్ బీన్ మహమ్మద్ అల్ హజ్రి
31. గోషామహల్ - మొగిలి సునీత
32. చాంద్రాయణగుట్ట - బోయ నగేష్
33. యాకుత్ పురా కే రవిరాజు
34. బహదూర్పురా రాజేష్ కుమార్ పులిపాటి
35. సికింద్రాబాద్ ఆదం సంతోష్ కుమార్
36. కొడంగల్ అనుముల రేవంత్ రెడ్డి
37. గద్వాల్ సరిత తిరుపతయ్య
38. అలంపూర్ ఎస్ఐ సంపత్ కుమార్
39. నాగర్ కర్నూల్ డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి
40. అచ్చంపేట డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ
41. కల్వకుర్తి కసిరెడ్డి నారాయణరెడ్డి
42. షాద్ నగర్ - కే శంకరయ్య
43. కొల్లాపూర్ - జూపల్లి కృష్ణారావు
44. నాగార్జునసాగర్ - జైవీర్ కుందూరు
45. హుజూర్ నగర్ - నల్లమడ ఉత్తమ్ కుమార్ రెడ్డి
46. కోదాడ - నల్లమడ పద్మావతి రెడ్డి
47. నల్గొండ - కోమటిరెడ్డి వెంకటరెడ్డి
48. నకిరేకల్ - వేముల వీరేశం
49. ఆలేరు - బీర్ల ఐలయ్య
50. స్టేషన్ ఘన్ పూర్ - సింగపురం ఇందిరా
51.. నర్సంపేట - దొంతి మాధవ రెడ్డి
52. భూపాలపల్లి - గండ్ర సత్యనారాయణ రావు
53. ములుగు - సీతక్క
54.. మధిర - మల్లు భట్టి విక్రమార్క
55.. భద్రాచలం - పోదెం వీరయ్య

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టో విడుదల సందర్భంగా రంగంలోకి కేసీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): బిఆర్ఎస్ మ్యానిఫెస్టో విడుదల చేయడానికి పార్టీ అధినేత సిఎం కెసిఆర్ తెలంగాణ భవన్ కు చేరుకున్నారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ప్రొ. జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎన్నికల కదనరంగంలోకి బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ అడుగుపెట్టారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులతో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదివారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ కొన్ని చోట్ల మార్పులు చేర్పులు చేయాల్సి వచ్చిందన్నారు. వేములవాడలో వాస్తవానికి మార్చాల్సిన అవసరం లేదు. న్యాయపరమైన అంశాల వల్ల వేములవాడలో మార్చామని ఆయన పేర్కొన్నారు. మార్పులు, చేర్పులు అన్నీ సానుకూలంగా జరిగియని చెప్పారు.

## బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఫైర్

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్పందించారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోపై తీవ్ర విమర్శలు చేశారు రేవంత్ రెడ్డి. సీఎం కేసీఆర్ కాంగ్రెస్ మేనిఫెస్టోను కాపీ కొట్టారని రేవంత్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీలను సీఎం కేసీఆర్ కాపీ కొట్టారు. మహాలక్ష్మి పేరిట మేము రూ.2,500 అంటే కేసీఆర్ 3వేలు అన్నారు. ఆడబిడ్డలకు రూ.500లకే సిలిండర్ అని మేమంటే ఆయన రూ.400కే ఇస్తామన్నారు. మేము రూ.4వేల పెన్షన్ అంటే ఆయన రూ.5వేలు అన్నారు. రైతులకు పెట్టుబడి కింద రూ.15వేలు అంటే కేసీఆర్ రూ.16వేలు అంటున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. రెండేళ్లుగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కాగితంపై రాసుకుని ఇవాళ బీఆర్ఎస్ మేనిఫెస్టోను రిలీజ్ చేశారు. మేం రూ.4 వేల పెన్షన్, రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామంటే అదెలా సాధ్యమవుతుంది, అంటూ ఇన్నాళ్లు మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు వారి మేనిఫెస్టోపై ఏం సమాధానం చెబుతారు, ఇందిరమ్మ భరోసా కింద రైతులకు రూ.15వేలు ఇస్తామంటే అదెలా సాధ్యమవుతుంది అన్నారు. పేదలకు ఇళ్ల స్థలాల కోసం రూ.5లక్షలు ఇస్తామంటే నిధులు ఎక్కడి నుంచి తెస్తారని మమ్మల్ని ప్రశ్నించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద మేం రూ.10 లక్షలు ఇస్తామంటే అది అసాధ్యమన్నారు. ఇప్పుడదే బీఆర్ఎస్ నేతలు రూ.15 లక్షల బీమా అని ప్రకటించారు. కేసీఆర్ బీమా అంటూ మరో రూ.5 లక్షలు అంటున్నారని రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగిన సంగతి తెలిసిందే. నవంబర్ 30న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్ సమరశంఖం పూరించారు. ఇవాళ బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను రిలీజ్ చేశారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు ధీటుగా బీఆర్ఎస్ మేనిఫెస్టోలో అంశాలు పొందుపరిచారు కేసీఆర్. బీఆర్ఎస్ స్కీములు ఆషామాషీగా ఉండవని, దేశానికే ఆదర్శంగా ఉంటాయని మేనిఫెస్టో విడుదల సందర్భంగా కేసీఆర్ అన్నారు.

## 51 బిఆర్ఎస్ అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేసిన కేసీఆర్

**మొదటి పేజీ తరువాయి**

లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మర్రి జనార్దన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్, హర్షవర్ధన్ రెడ్డి, పద్మా దేవేందర్ రెడ్డి, చంటి క్రాంతి కిరణ్, మహిపాల్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, రేగా కాంత రావు, హరిప్రియా నాయక్, పువ్వాడ అజయ్, లింగాల కమల్ రాజ్, సండ్ర వెంకట వీరయ్య, వనమా వెంకటేశ్వరరావు, మెచ్చా నాగేశ్వర్ రావుతో పాటు పలువురు బి.ఫారాలు అందుకున్నారు. పార్టీ అభ్యర్థులు తమ నామినేషన్లను పూరించేటప్పుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సిఎం కెసిఆర్ కోరారు.

## తెలంగాణను రక్షించుకోవడానికి ఇది చివరి అవకాశం

**మొదటి పేజీ తరువాయి**

గుప్పించారు. బీఆర్ఎస్ వాళ్లకు సీట్లు తక్కువ వస్తే కాంగ్రెస్ వాళ్లను కలుపుకుని మళ్ళీ అధికారంలోకి కేసీఆర్ రావాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలారా ఆలోచన చేయండంటూ కేఏ పాల్ వ్యాఖ్యానించారు. తనకు ఓటు వేసి గెలిపించాలని, తాను ఇచ్చిన హామీలను అమలు చేస్తానని కేఏ పాల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ వాళ్లు ఇచ్చిన డబ్బులను తీసుకుని తనకు ఓటు వేయాలన్నారు. జనాల దగ్గర నుండి దోచుకున్న సొమ్మును తీసుకుని మళ్ళీ జనాలకు పంచుతున్నారని ఆయన ఆరోపణలు చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేస్తుందా?%ా% తెలంగాణ రక్షించుకోవడానికి ఇది చివరి అవకాశమన్నారు. ప్రజలారా ఆలోచన చేసి ఓటు వేయాలంటూ కేఏ పాల్ వెల్లడించారు..

## కేసీఆర్‌తో మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య భేటీ

హైదరాబాద్, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాజీ మంత్రి, తెలంగాణ సీనియర్ రాజకీయ నేత పొన్నాల లక్ష్మయ్య మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ప్రగతిభవన్‌కు వచ్చిన పొన్నాల దంపతులను ముఖ్యమంత్రి కేసీఆర్ సాదరంగా ఆహ్వానించి కాసేపు మాట్లాడారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పార్టీలో తగిన గౌరవం దక్కలేదంటూ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న పొన్నాల ఇటీవల కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. పార్టీని అమ్మకానికి పెట్టి ఒక వ్యాపార వస్తువులా మార్చేశారని, కాంగ్రెస్‌లో బీసీలకు అవమానం జరుగుతోందని, వాటిని తట్టుకోలేకనే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన మీడియాకు వెల్లడించారు. అనంతరం మంత్రి కేటీఆర్ శనివారం పొన్నాలను కలిసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పొన్నాల భేటీ అయ్యారు. ఇక పొన్నాలకు బీఆర్ఎస్ లో దక్కే హోదాపై రాజకీయ పరంగా రాష్ట్రంలో తీవ్ర చర్చ కొనసాగుతోంది.

## టికెట్లు రాని వారు పెద్ద మనసుతో వచ్చిన వారికి సహకరించాలి

హైదరాబాద్, అక్టోబర్ 15 (తీన్మార్ న్యూస్): టికెట్లు రాని వారు పెద్ద మనసుతో టికెట్లు వచ్చిన వారికి సహకరించాలని కాంగ్రెస్ సీనియర్ నేత, ప్రచారకమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తుక్కుగూడ బహిరంగ సభలో సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రతి ఇంటికి చేరవేయాలని ఆయన సూచించారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కమ్యూనిస్టులతో పొత్తు కాంగ్రెస్‌కు కొంత నష్టమేనని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. నీడను ఇచ్చిన చెట్టును నరుక్కోవడం సరికాదంటూ మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. పొన్నాలకు ఉమ్మడి ఏపి రాష్ట్రంలో గుర్తింపునిచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన పేర్కొన్నారు. ఆయన పార్టీ మారడం బాధాకరమన్నారు. టికెట్ రానంత మాత్రాన కాంగ్రెస్‌ను పొన్నాల నిందించడం తగదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.